మనం
కడప | అన్నమయ్య

## కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభలో పాల్గొన్న రాష్ట్ర చైర్మన్ కెకె చౌదరి

చిట్వేలి జూన్ 16 మనం న్యూస్ ప్రతినిధి: వెంకటగిరి నియోజకవర్గం నందు ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా సైదాపురంలో వేలాదిమంది కార్యకర్తలతో నిర్వహించిన విజయోత్సవ సభలో పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి. ఈ సందర్భంగా పలువురు ఎన్డీఏ కూటమి నేతలు రాష్ట్ర చైర్మన్ కేకే చౌదరిని ఘనంగా సన్మానించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు, పలువురు



ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి తక్షణమే రాజీనామా చేయాలి

-ఎన్నికల సంఘాన్ని ప్రజలను మోసం చేసి ఆస్తులను దాచిపెట్టడం వెనుక మర్మమేంటి?

-ప్రభుత్వ భూములను దోచుకోవడం,నామినేషన్లో ఆస్తులను దాచుకోవడం ఆకేపాటికే చెల్లు,

-కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న భూములపై గోప్యత ఎందుకు

-వేల ఎకరాల భూములను కొల్లగొట్టారు,

-అధికారుల నోటీసులపై విచారణకు హాజరు కాకుండా కోర్టుకు ఎందుకెళ్లారు?

- రాజంపేట అభివృద్ధి మరచి ప్రజల ప్రభుత్వాసుల దోపిడీకే వైసీపీ నాయకులు పెద్దపీట వేశారు,

-ఎలాగో అసెంబ్లీకి వెళ్ళవ్,నువ్వు రాజీనామా చేస్తావా,,చట్ట ప్రకారం చెయ్యించమంటావా?

- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట మనం న్యూస్ జూన్ 16 భూకబ్జాలు,దోపిడీలు దౌర్జన్యాలతో రాజంపేట నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి ఏకంగా ఎన్నికల అఫిడవిట్లో తమ కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న ఆస్తుల వివరాలు దాచడం పట్ల టిడిపి రాజంపేట ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు రాజంపేట టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకేపాడు ప్రాంతంలో వేల ఎకరాల భూములను దోచుకుని,అక్రమాలకు భూకబ్జాలకు ఆకేపాటి కేరాఫ్ అడ్రస్ గా నిలిచారని,ఇప్పుడు ఏకంగా తన కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న భూ వివరాలను నామినేషన్ లో దాచిపెట్టి కావాలనే ప్రజలను,ఎన్నికల సంఘాన్ని మోసం చేశారని చమర్తి జగన్ మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట మండలం ఆకేపాడు రెవిన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 1277/2 లో నాలుగు ఎకరాల భూమి ఎమ్మెల్యే సతీమణి పేరుతో ఉందని,అలాగే ఆకేపాడు రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 56/9 లో 2.35 ఎకరాల ప్రభుత్వ భూమినీ,మందపల్లి రెవెన్యూ గ్రామం 843 లో నాలుగు ఎకరాలు కూడా తమ పేరుతో ఆన్లైన్ చేసుకున్నారని,అయితే గతంలోనే ప్రభుత్వం అక్రమంగా తమ పేరు మీద ఎక్కించుకున్న వాటిని అధికారులు గుర్తించి తగు చర్యలు చేపట్టారని జగన్ మోహన్ రాజు గుర్తు చేశారు.

అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ 127 7-1 నుండి 1277-8 వరకు,1287-1 నుండి 1287-5 వరకు తమకు సంబంధం లేకపోయినా కబ్జా చేసి మరి రాతి స్తంభాలను నాటి కంచవేశారని,అమాయకులను,దళితులను అడ్డం పెట్టుకొని వారి పేరుతో భారీగా భూకబ్జాలు చేసి పెద్ద పెద్ద ఎస్టేట్లను ఏర్పాటు చేసుకుని కబ్జా సామ్రాజ్యానికి అధిపతిగా తయారై రాజంపేటను సర్వ నాశనం చేశారని,ఇప్పుడు ఆస్తుల వివరాలను దాచిపెట్టి ఎన్నికలలో పోటీ చేసినందుకు,తన తప్పు ఒప్పుకుని వెంటనే తన పదవికి రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని,ఎలాగో అసెంబ్లీకి వెళ్లకుండానే కాలం వెళ్లదీస్తున్న ఆకేపాటికి పదవి ఉన్నా లేకున్నా ఒకటేనని,స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే సరే లేదంటే చట్ట ప్రకారం తామే పోరాడి అనర్హత వేటు వేయిస్తామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మార్కెట్ వైస్ చైర్మన్ చంగల్ రాయుడు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్, కాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,సీనియర్ నాయకులు దాసరి కళాధర్,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,సాతపల్లె జడ శివకుమార్,తెలుగు యువత రాష్ట్ర నాయకులు రేవూరి నరసింహ,చినేపల్లి హరీష్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా పాలనకు రెండేళ్లు

**ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మరియు TDP యువనాయకులు నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో "2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం" కూటమి పాలన విజయోత్సవ ర్యాలీ**

ప్రొద్దుటూరు జూన్ 16 మనం న్యూస్ : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కూటమిపాలన ఏర్పడి రెండేళ్లు అయినందున ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మరియు ఎంఆ యువనాయకులు నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో "2 ఏళ్ల నమ్మకం,అభివృద్ధి,సంక్షేమం" కూటమి పాలన విజయోత్సవ ర్యాలీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి శివాలయం సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి శివాలయం సెంటర్ నందు బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఐ ఎంఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ముక్తియార్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహమ్మద్ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఐ ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు పేట చంద్రశేఖర్ మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి ఎంఆ కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.యస్ జబివుల్లా ఎంఆ కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు ఎంఆ కడప పార్లమెంట్ కార్యదర్శి తలారి పుల్లయ్య ఇవి సుధాకర్ రెడ్డి ఎంఆ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి బచ్చల ప్రతాప్, జనసేన నాయకులు మంచి శివకుమార్ క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జీలు,కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు,మహిళలు,ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జాయినింగ్స్ కమిటీలు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌కు చోటు

**మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి, సన్మానం చేసిన జోగినేని మణి**





రైల్వేకోడూరు, జూన్ 16, మనం న్యూస్

జనసేన పార్టీ పిఏసి సభ్యులు, చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ , బూత్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ కు జనసేన పార్టీ జాయినింగ్ కమిటీలో జనసేన పార్టీ అధినేత , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ చోటు కల్పించడంతో జనసేన పార్టీ రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణి మరియు రైల్వే కోడూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు మద్దెల వెంకటసుబ్బయ్య, మర్రి రెడ్డి ప్రసాద్, ఆనాల సునీల్, గుర్రంకొండ మణి లు తిరుపతిలోని ఆయన పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలవాలతో సన్మానించి గజమాలతో సత్కరించడం జరిగింది. అనంతరం జోగినేని మణి మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతం, విస్తరణ లక్ష్యం గా పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 14 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక జాయినింగ్స్ కమిటీని ప్రకటించడం జరిగిందని,ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరి ప్రసాద్‌కు పార్టీ అధిష్ఠానం ఈ కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల మేమంతా కూడా హర్షం వ్యక్తం చేస్తు న్నామని,పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన సిద్ధాంతాల ప్రచారం, సంస్థాగత బలో పేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో డా. హరిప్రసాద్ విశేష కృషి చేయడం వల్ల ఇటువంటి పదవులు రావడం జరిగిందన్నారు.జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను పార్టీలోకి ఆహ్వానించడంలో డా. హరిప్రసాద్ అనుభవం, నాయ కత్వం కీలకంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.



## వైసీపీ ఎమ్మెల్యే కుటింబీకులు భూకబ్జా 100 కాదు 1000 ఎకరాల పైనే

### టిడిపి సానుభూతిపరులు రెండు ఎకరాలు వ్యవసాయం చేస్తే కబ్జానా...!

రాజంపేట జూన్ 16(మనం న్యూస్): రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి అతని కుటింబికులు (1000) వేల ఎకరాల పైనే ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి తప్పుడు దారిలో ఆదారాలు పుట్టించి ప్రభుత్వ భూమిపై వ్యాపారం చేసి కోట్లు దోచుకొన్నారు. అకేపాడు మరియు శ్రీరంగారాజుపురం గ్రామపొలాలలో 60% అకేపాటి కుటుంబం ఆక్రమితభూములే. పేద రైతులకు పట్టాలు ఇప్పించకుండా రాక్షత్వం గా ప్రభుత్వ భూములు అక్రమించుకున్నారు కొంత భూమిని ప్రభుత్వం సాఫ్ట్ అయిన చేస్తుంది. అవాస్తవాలను బహిర్గతం చేసిన వారిపై కక్ష సాధింపుగా ఆకేపాటి కుటుంబీకులు తమకు తొత్తులుగా పనిచేసే కొందరు దళితులను మరియు ప్రభుత్వ భూములపై తప్పుడు అనుభవ సర్టిఫికెట్లు ముప్పై(30)కి పైనే పుట్టించి అమాయకులకు రిజిస్టర్ చేసి మోసంచేసినటువంటి వారి దగ్గర ప్రెస్ మీట్లు పెట్టించి ప్రాంతాల మధ్య దళితుల మధ్య చిచ్చు పెట్టడం ఆకేపాటి కుటుంబికులకు తగదు. వాస్తవాలు సమాజం చూస్తున్నారు నీకు తగిన బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు. దుర్మార్గులకు కొమ్ము కాసి నిజాయితీగల మా ప్రాంత రైతులు పై బురద చల్లాలని చూసిన వారు మా దళితులు అని చెప్పుకోవడానికి అవమానంగా ఉంది ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల సమాజంలో దళితులకు విలువ లేకుండా పోతుంది అని సిద్దారపు రామ్మోహన్ మీడియా ముందు తెలియజేశారు. 20 సంవత్సరాల నుంచి మేకవారి పల్లి ఌఔ మా దళితుల అనుభవంలో ఉన్న భూమిని కబ్జా చేయాలని చూస్తున్న జయరాం దళిత వాదల మధ్యవిభేదాలు సృష్టించేలా చేయడం తగదని హెచ్చరించారు. మీడియా సమావేశంలో జడ శివ, శంకర, సిగమాలు విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు

## 20 మెట్రిక్ టన్నుల యూరియా మంజూరు

### అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి

సిద్ధవటం జూన్ 26(మనం న్యూస్)

మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ సచివాలయ పరిధిలోని జంగాలపల్లె, కమ్మ పాలెం వెలుగు పల్లి సిద్ధవటం గ్రామానికి చెందిన పట్టా దారు పాస్ పుస్తకం కలిగిన రైతులకు 20 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి అయిందని మండలంలోని అన్ని గ్రామ సచివాలయ పరిధిలో రైతులకు యూరియా దిగుమతి అయ్యాక రైతులకు అందిస్తామని ఏవో రమేష్ రెడ్డి పేర్కొన్నారు







# వైసీపీ మాజీ మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యలను ఖండించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి అనిత దీప్తి

**హోం మంత్రి వంగలపూడి అనిత కు క్షమాపణ చెప్పాలి**
**మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరైనది కాదు**
**పాత్రికేయుల సమావేశంలో అనిత దీప్తి**

రైల్వేకోడూరు, జూన్ 16, మనం న్యూస్
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని స్థానిక రాఘవ రాజాపురం వద్ద ఉన్న టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి అనిత దీప్తి గత రెండు రోజుల క్రిందట వైసీపీ మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం పాల్గొన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అనిత దీప్తి మాట్లాడుతూ రాష్ట్ర హోమ్ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత పై వైఎస్సార్సీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలుగు దేశం పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. రాజకీయాల్లో సిద్ధాంతాలపై, ప్రజా సమస్యలపై విమర్శలు చేయడం సహజం. కానీ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యక్తిగతంగా మాట్లాడటం అత్యంత బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఇటువంటి వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతిని దిగజార్చడమే కాకుండా సమాజానికి కూడా తప్పుడు సందేశాన్ని పంపిస్తాయి." మహిళలకు గౌరవం ఇవ్వాలని చెప్పాల్సిన ప్రజాప్రతినిధులే మహిళలను లక్ష్యంగా చేసుకుని అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం చాలా దురదృష్టకరం. ప్రజా జీవితంలో ఉన్న మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా వైఎస్సార్ సీపీ నాయకుల అసలు రాజకీయ సంస్కృతి ఏమిటో మరోసారి ప్రజలకు అర్థమైంది. ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేక వ్యక్తిగత విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం." వైయస్సార్సీపి అధ్యక్షులు తన సొంతతోడపుట్టిన చెల్లెలు పుట్టుకనే అనుమానము వ్యక్తం చేసి మాట్లాడిన నాయకుడు అని తెలియజేశారు.
గతం లో దేవాలయం లాంటి అసెంబ్లీలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి ని అసభ్యంగా మాట్లాడిన చరిత్ర సైకోలకు ఉన్నది, మా యువనాయకుడు కుటుంబ సభ్యులను నీచంగా మాట్లాడడం కూడా జరిగింది. ఇలాంటి నీచ సంస్కృతి కలిగిన నాయకులు ఉండే పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ అని ఎద్దేవ చేశారు. అంతేకాకుండా హోమ్ మినిస్టర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని గుడివాడ అమర్నాథ్ కు రైల్వే కోడూరు నుండి తెలియజేస్తున్నామని ఈ సమావేశంలో తెలియజేశారు. అనంతరం పార్టీ ఆఫీసు బయట అమర్నాథ్ చిత్రపటంపై మహిళలను కించపరుస్తూ మాట్లాడిన నేపథ్యంలో చెప్పుతో కొట్టి అనంతరం చిత్రపటానికి నిప్పు అంటించి కాల్చి వేయడం జరిగింది. రైల్వేకోడూరు పోలీస్ స్టేషన్లో గుడివాడ అమర్నాథ్ పై చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాప్ డైరెక్టర్ దుద్యాల జయ చంద్ర, దుద్యాల శశివర్ధన్, టిడిపి మహిళా నాయకురాలు సౌందర్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీ "జులుం" అరికట్టడంలో విద్యాశాఖ విఫలం

**జీవో నెంబర్ 1,42 ప్రతి పాఠశాలలో అమలుకు చర్యలు చేపట్టాలి - ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జ్ టి.కృష్ణ చైతన్య**



రైల్వేకోడూరు, జూన్ 16, మనం న్యూస్
ఖఅక్షరాలపై లక్షలా వ్యాపారం చేస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రైవేట్ కార్పొరేట్ కాసులకు విద్యాశాఖ అధికారులు అమ్ముడుపోయారని నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సుల సీటింగ్ కెపాసిటీ కన్నా ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను ఎక్కిస్తున్న కూడా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జ్ టి కృష్ణ చైతన్య మండిపడ్డారు.రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యొక్క పరిస్థితి చాలా దారుణంగా ఉందని, విద్యాసంస్థ నిర్వహణ లోనూ అలాగే స్కూల్ బస్సుల వ్యవహారం మరింత లోనూ ఉన్నత అధికారులు చొరవ చూపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,విద్యను వ్యాపారం చేసి జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమంగా రూ.100 నుంచి రూ.500 లోపు అడ్మిషన్ అప్లికేషన్ ఫీ మరియు పాఠ్య పుస్తకాలను వేలాది రూపాయలకు అమ్ముకుంటూ వ్యాపారం చేస్తున్న యాజమాన్యాలకి అమ్ముడుపోయిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కడం జరిగిందని,కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి పెట్టిన ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యం పేద ,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విడ్డూరం అన్నారు. ప్రైవేటు కార్పెట్ విద్యాసంస్థల వ్యాపారం ఒక ఎత్తు అయితే ఏపీఎండిసి ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను వైద్యమును అందించాలని మంచి సంకల్పంతో అప్పటి ఏపిఎండిసి ఎండి వెంకయ్య చౌదరి ఏర్పాటుచేసిన విద్యాసంస్థ ఈనాడు అది ఒక వ్యాపార నిలయంగా మారడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఏపీ ఎం డి సి పబ్లిక్ స్కూలు నిర్వహణ కోసం ఉషోదయ ఎడ్యుకేషన్ సొసైటీకి ఇవ్వడం జరిగినది .
స్కూల్ నిర్వహణ కోసం ఒక నెలకు 10 నుంచి 15 లక్షల ఏపీఎండిసి ఫౌండేషన్ ద్వారా ఉషోదయ ఎడ్యుకేషనల్ సొసైటీకి నిర్వహణ ఖర్చుకు ఇవ్వడం జరుగుతుందని సమాచారం కానీ ఆ డబ్బు అప్లికేషన్ ఫీజ్ అని, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో విద్యాబోధన చేస్తామని వాటి పుస్తకాల ధర వేల రూపాయలకు అమ్ముతూ, ఏపీఎండీసీ పబ్లిక్ స్కూల్ ఒక ఆశయాన్ని తుంగలోకి తొక్కుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు నియంత్రణ చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలం అయ్యారని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాలంటే డిస్టిక్ ఫీ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జీవో నెంబర్ 42 ఒక పక్కన చెబుతూ ఉన్న ఆ నిబంధనలో విరుద్ధంగా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారని తెలిపారు. ఫీజు విద్యార్థి తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో జలగల్ల పిలుస్తున్నారని ఆక్రోషం వ్యక్తం చేశారు. బాత్రూంలను తలపించే తరగతి గదులు ఉన్న పర్మిషన్ల అర్హత లేని ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య ను అందించడం సాధ్యమా అని ప్రశ్నించారు. ఫీజు సర్క్యులర్ ను నోటీసు బోర్డులో ఉంచాలని డిమాండ్ చేశారు యూనిఫామ్స్, బుక్స్, ఇతర మెటీరియల్స్ విద్యాసంస్థలోనే అమ్మకానికి పెట్టిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు వివరిస్తున్నారని. విద్యాశాఖ ఉన్నతాధికారులు వీటిపై వెంటనే ఎంక్వయిరీ జరపాలని విద్యను వ్యాపారంగా చేసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను అని అన్నారు.

# హోం మంత్రి అనితపై ,గుడివాడ బుద్ధి లేని మాటలు ప్రజల హర్షించరు: రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా

ఒంటిమిట్ట జూన్ 16(మనంన్యూస్) : వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర హోంమంత్రి అనితపై మాట్లాడిన బుద్ధిలేని మాటలను రాష్ట్ర ప్రజలు హర్షించరని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య విమర్శించారు. ఒంటిమిట్టలో మంగళవారం విలేకరులతో కొమరా మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి పార్టీ ని రాష్ట్ర ప్రజలు రాజకీయాలకు అనర్హులని చీకొట్టి 11 సీట్లతో మూలన కూర్చోబెట్టిన ఆ పార్టీలో ఉన్న గుడివాడ అమర్నాథ్ లాంటి బుద్ధిలేని వారికి ఇంకా జ్ఞానోదయం కలగలేదని అన్నారు. సభ్య సమాజం చీకొట్టేలా దళిత సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర హోం మంత్రి అనిత వస్త్రధారణ డ్రస్కోడ్ గురించి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యల పైన ముఖ్యంగా రాష్ట్రంలో మహిళల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవు తోందని అన్నారు. గుడివాడ ఇంట్లో కూడా




మహిళలు ఉన్నారని భార్య, అక్క చెల్లెలు కూడా ఉండి ఉంటారని, వారి పైన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఈపాటికి వైయస్సార్ పార్టీ రోడ్లెక్కి నానా హంగామా చేసి ఉండేది అన్నారు .ఆ విషయం గుర్తు ఉంటే ఇలాంటి బుద్ధిలేని వ్యాఖ్యలు హోం మంత్రిపై చేసి ఉండరని ఆయన విమర్శించారు. ఈ రాష్టంలో విమర్శించేందుకు ఎలాంటి సమస్య లేకుండా పోవడంతో సహనం కోల్పోయిన వైఎస్సార్ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలతో రోడ్లు ఎక్కిఆందోళనలు చేస్తున్నారని, మరికొందరు బుద్ధిలేని అమర్నాథ్ లాంటి వారు మహిళ అనికూడా చూడకుండా నేడు హోం మంత్రి అనితపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అయిన విషయమని కొమర అన్నారు. కనీ స ఇంగిత జ్ఞానం లేని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ బేషరత్ గా హోం మంత్రి అనితకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ఇప్పటికే తగిన విధంగా బుద్ధి చెప్పిన గుడివాడ లాంటి వారికి మరో మారు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని, వైయస్సార్ పార్టీ మరో మారు బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయమని కొమరా వెంకట నరసయ్య జోష్యం చెప్పారు.




## మండల ఆరోగ్య కేంద్రం నందు స్థానికవైద్యాధికారులు పల్స్ పోలియో వ్యాక్సినెటర్ల శిక్షణ కార్యక్రమం

పుల్లంపేట జూన్ 16 (మనం న్యూస్) పుల్లంపేట మండల ఆరోగ్య కేంద్రంలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ అశ్విని చంద్ర వారి ఆధ్వర్యంలో పల్స్ పోలియో వ్యాక్సినేటర్ల కార్యక్రమము మంగళవారం నిర్వహించడం జరిగింది ఈ ఈ శిక్షణ సమావేశంలోసమావేశం నందు వైద్య అధికారులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం జూన్ 28 న బూత్ రోజు ,29 మరియు 30 న టీములు గృహ దర్శనములు చేసి 5 సంవత్సరాల పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వెయించాలి అని వారు కోరారుమండల పరిధిలో 3580 మంది 5 సంవత్సరముల లోపు పిల్లలు ఉన్నారని, 50 బూతులు, 5 రూట్లు ,వోక మొబైల్ యూనిట్ వోక ట్రాన్సిస్ట్ పాయింట్ గా విభజించామని హై రిస్క్ ఏరియాలలో పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయండి అని వారు తెలియజేసారు .ఈ కార్యక్రమం తో పాటు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ మరియు మలేరియా మాసోత్సవాలు లొ భాగంగా చీఎదీణజూ కార్యక్రమం గురించి అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ లు మీన్వూ లు ఆరోగ్య సహాయకులు ఏఎన్ఎంఎస్ అంగన్వాడీ ఆశ కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గోనడం జరిగింది

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

**యువత ఓటు హక్కు వినియోగంపై అవగాహన**



సిద్ధవటంజూన్ 16 (మనం న్యూస్): ఇన్చార్జి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో సిద్ధవటం మండలం టక్కోలు గ్రామంలోని క్లస్టర్-1 పరిధిలో పోలింగ్ బూత్ నెం. 3 వద్ద ప్రత్యేక ఓటరు నమోదు సర్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ పూర్ణిమ కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు మరియు సవరణలకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేశారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే యువత సమర్పించాల్సిన పత్రాలు, అర్హతలు మరియు దరఖాస్తు విధానంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా, ప్రతి అర్హత కలిగిన యువకుడు, యువతి తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు ఎంతో కీలకమని పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి గారు ప్రజలకు సూచించారు. అవసరమైన ధృవీకరణ పత్రాలను బీఎల్ఓలకు సమర్పించి ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్ర ఓబుల్ రెడ్డి క్లస్టర్ శంకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వైద్యశాల తనిఖీ చేసిన సీఐ రాజశేఖర్

సిద్ధవటం, జూన్ 26(మనం న్యూస్) :మండల కేంద్రమైన సిద్ధవటం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను మంగళవారం ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం లోని తన కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం డాక్టర్ చిరంజీవి రెడ్డి సమక్షంలో రోగులకు ఉపయోగించే స్పిరిట్ నిలువలు రికార్డ్ పరంగా సరి పోల్చడం జరిగిందని రోగులకు స్పిరిట్ ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉపయోగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## టిఎన్.ఎస్ఎఫ్ అధ్యక్షులు అజయ్ వర్మ వారసుడిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర చైర్మన్ కేకే చౌదరి

చిట్వేలి జూన్ 16 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలి మండల తెలుగుదేశం పార్టీ టిఎన్.ఎస్ఎఫ్ అధ్యక్షులు ఉమ్మలరాజు అజయ్ వర్మ కు గత కొద్ది రోజుల క్రితం కొడుకు పుట్టడం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ వర్మ ఆహ్వానం మేరకు మంగళవారం తిరుపతిలోని వారి అత్తగారింటికి విచ్చేసి వారి కొడుకుని ఎత్తుకొని ఆశీర్వదించిన రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి. అనంతరం వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిఎన్.ఎస్ఎఫ్ అధ్యక్షులు అజయ్ వర్మ మాట్లాడుతూ నా అభిమాన నాయకుడు కేకే చౌదరి అన్న మా ఆహ్వానం మేరకు విచ్చేసి మా కొడుకుని ఆశీర్వదించడం నాకు చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్మార్ట్ పోలీసింగ్‌తో ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు

## రౌడీలు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

## ప్రొద్దుటూరు, రాజంపేట సబ్ డివిజన్‌ల నేర సమీక్షా సమావేశంలో ఎస్.పి



కడప జూన్ 16(మనం న్యూస్) స్మార్ట్ పోలీసింగ్ ఇండికేటర్స్ అయిన CEIR, ఈ-సాక్ష్య, సి.సి.టి.ఎన్.ఎస్, ఈ- సమ్మన్స్, ఈ- ప్రాసిక్యూషన్స్ తదితర మాడ్యూల్స్ పై పట్టు పెంచుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రొద్దుటూరు, రాజంపేట సబ్ డివిజన్ ల పోలీస్ అధికారులతో నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి జిల్లా ఎస్.పీ స్మార్ట్ పోలీసింగ్ మాడ్యూళ్ళపై సమీక్ష నిర్వహించారు. ఈ- ఆఫీస్ ను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని ఎస్.పి ఆదేశించారు. డ్రోన్ టెక్నాలజీని వినియోగించి నేరాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. బాధితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను త్వరితగతిన రికవరీ చేయాలనీ ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ ను మరింత విస్తృతం చేయాలని, క్షేత్ర స్థాయిలో తిరుగుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి ఇతర శాఖల సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మలుపుల వద్ద అతి వేగం, వేగ నియంత్రణ లేకపోవడం వల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిరంతరం నిఘా ఉంచాలన్నారు.

రౌడీ లపై ఉక్కుపాదం మోపాలని, రౌడీషీటర్ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. క్రమం తప్పకుండా రౌడీలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. పదే పదే నేరాలకు పాల్పడే వారిపై పి.డి యాక్ట్ తో పాటు జిల్లా బహిష్కరణ కు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లాడ్జి లలో నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, త్వరితగతిన ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల కు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను సమీక్షించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు.. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దొంగతనాలు జరగకుండా రాత్రి, పగలు గస్తీ ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. గతంలో జరిగిన ప్రాపర్టీ నేరాలలో సొత్తు రికవరీ చేయాలని, రికవరీ శాతం పెంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మహిళలపై నేరాలు జరగకుండా శక్తి టీముల నిఘా పెంచాలని ఆదేశించారు. సమావేశంలో ప్రొద్దుటూరు ఏ.ఎస్.పీ శ్రీ యు. విభు కృష్ణ, రాజంపేట ఏ.ఎస్.పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే, ప్రొద్దుటూరు, రాజంపేట సబ్ డివిజన్లలోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు

# ప్రతి ఓటరు సహకరించాలని నాయకుల పిలుపు



సిద్ధవటం, జూన్ 16(మనం న్యూస్) మాధవరం-1 గ్రామ పంచాయతీలోని బూత్‌ల పరిధిలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన నాయకుడు దేరంగుల శ్రీకాంత్, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ పాల్గొని ఓటర్లకు గణన ఫారాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన 'సర్' కార్యక్రమం లక్ష్యం ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమేనని తెలిపారు. చనిపోయిన వ్యక్తుల పేర్లు, ఒకే వ్యక్తికి రెండుచోట్ల నమోదైన ఓట్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్లు, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించడం ద్వారా నిజమైన అర్హులైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఓటరు తన వివరాలను సరిచూసుకుని ఎన్నికల సంఘం అందజేసిన గణన ఫారాన్ని పూర్తి చేసి బీఎల్‌ఓలకు అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు సరిగా ఉండటం ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమని, ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని కోరారు. సరైన వివరాలు నమోదు చేయడం ద్వారా భవిష్యత్ ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చేపూరి లక్ష్మీనరసయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ హరీష్, గ్రామస్థులు మస్తానయ్య, నరేంద్ర, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీన సామగ్రి భద్రతపై ప్రత్యేక దృష్టి:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప జూన్ 16(మనం న్యూస్)
ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వస్తు సామగ్రి భద్రత కోసం జిల్లాలో చేపట్టిన భవన నిర్మాణ పనులు త్వరితగతిన. పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. మంగళవారం రాష్ట్ర రాజధాని నుండి రాష్ట్రక్కఆ హైకోర్టు జ్యూడిషియల్ రిజిస్ట్రార్ ఎస్. కమలాకర రెడ్డి సంబంధిత న్యాయమూర్తులతో కలిసి.. ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) చట్టం కింద స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలు, నిషేధిత వస్తువుల భద్రత కోసం జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్న శాశ్వత నిల్వ కేంద్రాల నిర్మాణ పురోగతిపై.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై.. జిల్లాలో ఎన్‌డీపీఎస్ కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న వస్తువుల తాత్కాలిక, శాశ్వత భద్రతా ఏర్పాట్లు, అందు బాటులో ఉన్న భద్రతా సదుపాయాలు, నిర్మాణ పనుల పురోగతిపై రాష్ట్ర హైకోర్టు జ్యూడిషియల్ రిజిస్ట్రార్ కు వివరించారు. జిల్లా ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న సామగ్రిని భద్రపరిచేందుకు ఒక భవనాన్ని ఏర్పాటు చేసేందుకు తాజాగా భూమి పూజచేసి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు.ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. అందులో మౌలిక సదుపాయాలు, సామగ్రి నిల్వ, భద్రతా చర్యలపై జిల్లా పోలీసు యంత్రాంగంతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామన్నారు. అంతకు ముందు వీసీలో హైకోర్టు రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల మేరకు ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న నిషేధిత పదార్థాల భద్రత కోసం ప్రతి జిల్లాలో శాశ్వత నిల్వ కేంద్రాల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత భవనాల నిర్మాణ పనుల పురోగతి, తాత్కాలిక నిల్వ సదుపాయాలు, భద్రతా చర్యలపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని జిల్లాల్లో శాశ్వత నిల్వ కేంద్రాల నిర్మాణాన్ని వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, కలెక్టరేట్ ఏవో గంగయ్య, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు తిరుపతి జిల్లా పోలీసులు ప్రత్యేక ప్రాధాన్యత

**మహిళలపై నేరాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు.**

**ద్వాక్రా మహిళలు, ఆశా కార్యకర్తలు, సంగమిత్రలు, గ్రామస్థులతో పోలీసుల ప్రత్యక్ష సమావేశాలు.**

రైల్వే కోడూరు, జూన్ 16, మనం న్యూస్ : తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో మహిళల భద్రత, మహిళలపై జరిగే నేరాల నివారణ లక్ష్యంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. రేణిగుంటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేణిగుంట ఎస్డీపీవో, రేణిగుంట తహసీల్దార్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, ద్వాక్రా సంఘాల మహిళలు, సంగమిత్రలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న సేవలు, అత్యవసర సహాయ నంబర్లు, సైబర్ మోసాల నివారణ, గృహ హింస, వేధింపులు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మాట్లాడుతూ, "మహిళల భద్రతకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. మహిళలు ఎలాంటి వేధింపులు, బెదిరింపులు లేదా నేరాలకు గురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలి. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి. సమాజంలోని ప్రతి ఒక్కరూ మహిళల గౌరవాన్ని కాపాడేందుకు బాధ్యతగా వ్యవహరించాలి. మహిళలపై నేరాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం, అప్రమత్తత, సహకారం ఎంతో అవసరం. మహిళల భద్రతకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని" స్పష్టం చేశారు.అలాగే అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112, మహిళల సహాయ హెల్ప్లైన్ 181, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి అందరం కృషిచేద్దాం

**డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య**



ఒంటిమిట్ట జూన్ 16: (మనం న్యూస్ ) : పర్యాటక రంగ అభివృద్ధికి అందరం కృషి చేద్దా మని ఒంటిమిట్ట మండల విద్యా శాఖాధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. మంగళ వారం ఆయన ఒంటిమిట్ట కోదండ రామాలయం సందర్శించినపుడు అక్కడి యాత్రికులు ఆలయ ప్రాంగ ణంలో శిల్ప కళను ఆసక్తిగా గమ నించడం చూసి వారికి ఆలయ ప్రాశస్త్యం గురించి , శిల్పకళా వైభవం గురించి తెలియజేశారు. తూర్పు ముఖ ద్వారం అధిష్టానం మీద ఉన్న వృషభ కుంజరం మరియు సీతారామ కళ్యాణం లాంటి ప్రసిద్ధి చెందిన శిల్పాల గురించి పర్యాటకులకు చక్కగా వివరించారు.

ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పర్యాట కుల ఆసక్తిని గమనించి వారికి ఆలయం ఆలయ శిల్పకళా విశిష్టతను వివరించారు. ప్రతి స్థానికులు ఇలా అవకాశం వచ్చినపుడు ఆయా ప్రాంతాలకు వచ్చే భక్తులకు, పర్యాటకులకు మన ప్రాంతం విశిష్టతను తెలియ జేసేవిధంగా ఉండాలని, తద్వారా పర్యాటక రంగ అభివృద్ధికి , ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కృషిచేసినట్లు అని అన్నారు. అనంతరం కోదండ రామస్వామిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో వైవియు లలిత కళల విభాగాధిపతి ఆచార్య కోట మృత్యుంజయ రావు, రాయల సీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్రధాన కార్యదర్శి కొండూ రు జనార్ధన రాజు, పర్యాటక ఫోటోగ్రాఫర్ గొబ్బూరి కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమానికి రూ. 30వేలు విరాళం

పెనగలూరు(జూన్ 17),మనం న్యూస్:పెనగలూరు మండలం సిద్దవరం పంచాయతీ నడిమి సిద్దవరం గ్రామంలో వెలసిన యల్లమ్మ తల్లి జాతర లో అన్న దాన కార్యక్రమానికి రూ. 30 వేలు గ్రామ పెద్దలకు ఇచ్చినట్లు జీఆర్ ఫౌండషన్ ఛైర్మెన్ గోపుగారి రెడ్డయ్య రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన యల్లమ్మ తల్లి జాతర వైభవంగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

